
# ఈ ఝాము నీపైన అధికారినీ...

అడల్ట్స్ ఓన్లీ కథ!

కె.కె. భాగ్యశ్రీ

ఛీ..ఛీ..జడలోంచి తొంగి చూస్తూ, మెడమీదుగా పారాడే ఈ తుంటరి మల్లెదండకి అస్సలు బుద్ధిలేదు..కితకితలు పెడుతూ అతని కరస్పర్శనే జ్ఞప్తికి తెస్తోంది.

చిన్నగా వీస్తూ..తన దేహాన్ని ఆపాదమస్తకమూ నిమురుతూ గిలిగింతలు రేపే ఈ వైశాఖమాసపు అల్లరి పిల్లతెమ్మెరకు సిగ్గన్నది లేనే లేదు. కాంక్షగా తనని తాకే అతడి వెచ్చని



ఊపిరిని తలపింపజేస్తోంది.

ఇంట్లోఉన్నంతసేపూ తన చెంగు పట్టుకు వెనక వెనుకే తిరుగుతూ 'సింధూ డియర్.. నీ కళ్ళు అరవిచ్చిన అరవిందాలు. నీ చెక్కిళ్ళు చెక్కుటద్దాలు..నీ పెదవి విరుపు సమ్మోహనాస్త్రం..నీ క్రీగంటి చూపులు నా గుండెల్ని చీల్చిచెండాడే పచ్చలపిడిబాకులు' అంటూ తనని ఎంతో ఉద్రేకపరిచే అతడు అసలు తనంటే ఖాతరు లేకుండా ఇక తన అవసరమే రాదన్నట్లుగా పొమ్మన్నాడు. ఎంత నిర్దయగా తగువాడాడు!

ఆఖరుకి 'పోతే పో..నాకేం వంట అదీ రాదనుకున్నావా! నిక్షేపంగా చేసుకోగలను..తక్షణం దయ చేయి.' అనేశాడు నిక్కచ్చిగా.

అతనికేనా పంతం? తనకి లేదా! తన అవసరం అతనికి లేనప్పుడు, తనకేనా అతడు కావలసిందీ..అందుకే వెంటనే బయలుదేరి ఇక్కడికి వచ్చేసింది.

తమిద్దరి మధ్యన అభిప్రాయభేదాలకి తావిచ్చిన ఆ తగవు తలపుల్లో మెదిలింది సింధుకి.

రెండ్రోజుల క్రితం..సాగర్ ఆఫీసుకి వెళ్లిపోయాక విశ్రాంతిగా కూర్చుంది సింధు. అతనింట్లో ఉన్నంతసేపూ ఆమెకి ఊపిరిసలపనివ్వడు. 'సింధూ..నా పెన్నేదీ..సింధూ నా షూసేవీ' అంటూ ఆమెని ఊదరగొట్టేస్తాడు. మధ్య మధ్యలో సుతిమెత్తని సరససల్లాపాలు కూడా సాగిస్తాడు.

సింధు ఇలా కూర్చుందో లేదో ప్రక్కింటావిడ వచ్చి తలుపు తట్టింది. ఆవిడని సాదరంగా ఆహ్వానించింది సింధు.

కాస్సేపామాటా ఈమాటా అయ్యాక కాలక్షేపానికి ఏమైనా బుక్స్ ఇమ్మంటే ఆ వారమే తీసుకొచ్చిన వీక్లీ ఒకటి ఆవిడకిచ్చింది సింధు.

సాగర్‌కి పుస్తకపఠనమంటే ప్రాణం. ప్రతీవారం మార్కెట్‌లోకి వచ్చిన పుస్తకాలన్నీ కొంటాడు. ఒక

విధంగా పుస్తకాలు చదవడం అతనికొక వ్యసనం లాంటిది.

తీరా చూస్తే..ప్రక్కింటావిడకిచ్చిన వీక్లీ ఆ మర్నాడు నలిగి నల్లేరుకాడై..నిండా పిచ్చి-పిచ్చి రాతలతో రూపురేఖావిలాసాదులన్నీ మారిపోయి ఇంటికి తిరిగొచ్చింది.

''మా చిన్నాడు దాన్తో సరదాగా ఆడుకున్నట్లున్నాడు. వెర్రి వెధవ ఏమీ అనుకోకండే'' అంటూ ఇకిలించిన ఆవిడని చూస్తే కారం రాసుకున్నట్లయ్యింది సింధుకి.

కాని ఇంకా ఇరుగుపొరుగులందరూ కొత్త..ఆపైన మొహమాటస్తురాలు..చేసేదేం లేక..ఏడవలేక నవ్వింది సింధు.

ఆ సాయంత్రం పుస్తకాన్ని చూసిన సాగర్ ఇంతెత్తున ఎగిరిపడ్డాడామె పైన.

''ఆవిడ పుస్తకం అడగ్గానే నువ్వెందుకిచ్చావు? అలా పుస్తకాలు ఇవ్వడం నాక్కిష్టముండదని నీకు తెలుసుకదా! పోనీ పట్టికెళ్లిన వాళ్లు సవ్యంగా తిరిగిస్తారా..అబ్బే..అదీ లేదు'' చిరాగ్గా అన్నాడు సాగర్.

''ఒక్కసారి చూసి ఇచ్చేస్తానని అడగడంతో కాదనలేకపోయాను. పోనీ ఇంకో బుక్ కొనుక్కుంటే సరిపోయేదానికి ఇంత రాద్ధాంతం ఎందుకూ''.

''ఇక్కడ ప్రశ్న ఇంకోటి కొనుక్కుంటామా లేదా అని కాదు. ఇంటికి పట్టుకెళ్లిన పుస్తకం నీట్గా తిరిగిచ్చేస్తేనే మంచిగా, మర్యాదగా ఉంటుంది. అయినా ఆవిడని అనుకొని పనేముంది? నీకు కాస్తయినా వివేకం ఏడిస్తేగా..నీ బుద్ధేమైంది? గాడిదలు కాస్తోందా?''.

అతడి వాక్కులలోని తీవ్రత, కాఠిన్యం సింధు హృదయాన్ని వ్యాకులపరిచాయి. కళ్లంట నీళ్లు తిరిగాయి. తనేం చేసిందని అతడికంత కోపం?

''బోడి పుస్తకం..పోతే పోయింది. ఏవో నిధి నిక్షేపాలు పోయినంతగా ఫీలయిపోతారేం?'' పరుషంగా అంది సింధు.

''అవున్లే.. నీకు పుస్తకాల విలువేం తెలుస్తుంది? ఏమన్నా చేస్తే పొడా''

''ఆ..ఇంతోటి గొప్ప అభిరుచి తమకే ఉంది లెండి..మాకంతకన్నా ఉంది'' వెటకారంగా అంది సింధు.

అంతే..వాగ్యుద్ధం పెరిగి పెద్దదైంది. చిలికి-చిలికి గాలివానైంది. మాట-మాట పెరిగి విషయాన్ని తెగేదాకా లాగారిద్దరూ.

''నేను మా అన్నయ్యగారింటికి వెళ్లిపోతాను. తమరి చేత ఇన్ని మాటలు అనిపించుకొని కూడా ఇక్కడ పడుండవలసిన ఖర్మ నాకేం పట్టలేదు'' అంది సింధు ఆఖరి అస్త్రంగా.

''తప్పుకుండా పో..నేనేం చేతగాని చవటనిగాను నాకన్ని పనులు వచ్చు'' నిర్లక్ష్యంగా పలికాడు సాగర్.

అంతే..ఉన్నపళంగా లేచి బ్యాగ్లో రెండు చీరలు, జాకెట్లు కుక్కుకుని అన్నయ్య కమలాకర్ ఇంటికి బయలుదేరింది సింధు.

కమలాకర్, సింధుకి స్వంత అన్నయ్యకాదు. అతను, సింధు అన్నదమ్ముల పిల్లలు. ఉమ్మడి కుటుంబంలో కలిసిమెలిసి పెరగడం నుండి స్వంత అన్న-చెల్లెళ్లలాగే అంతులేని అభిమానం నెలకొంది ఇరువురి మధ్యన. కమలాకర్ దగ్గర సింధుకెంతో చనువు.



కమలాకర్ భార్య కవిత. సింధు అంటే ఆమెక్కూడా ఎంతో ఇష్టం. సింధు పెళ్లి పనులన్నీ తన నెత్తిన వేసుకొని బాధ్యతగా చేసింది.

హఠాత్తుగా ఆటో దిగిన సింధుని చూసి కవిత ఆశ్చర్యపోయింది. వాళ్ల పెళ్లయిన ఈ ఆర్నెల్లలో సింధు ఏనాడూ ఒంటరిగా వాళ్లింటికి వెళ్లలేదు.

వీకెండ్స్లోనో లేదా ఏ సాయంత్రమో సింధు, సాగర్లిద్దరూ కలిసి వచ్చి సరదాగా కాలక్షేపం చేసి వెళ్లడమే ఆమెకి తెలుసు.

ఒక్కర్తే వచ్చిన సింధుని చూసి ఏదో జరిగి ఉంటుందని కవిత పసిగట్టేసింది. కానీ సింధునేమీ ప్రశ్నించకుండా సాదరంగా లోనికి ఆహ్వానించింది.

కాసేపటి తరువాత కమలాకర్ ఆఫీసు నుండి వచ్చాడు.

''ఏరా సింధూ..బావగారేరీ..'' ప్రేమగా ప్రశ్నించాడు సింధు తల నిమురుతూ.

నోట్లో పచ్చివెలక్కాయ పడినట్లయ్యింది సింధుకు. ఏం చెప్పాలో తోచక తడబడింది. ఏదో ఒకటి చెప్పాలి కాబట్టి ''మీ బావగారు ఊర్లో లేరన్నయ్యా..రెండ్రోజుల దాకా రారు. ఒక్కద్దాన్నే ఉండడం బోరనిపించి..'' నసిగింది సింధు.

''పోన్లేరా మంచి పని చేశావు. కవితా! సింధుని బాగా చూసుకో లేకపోతే బావగారు వచ్చి 'మా ఆవిడ ఈ రెండ్రోజులకే ఎంత చిక్కిపోయిందో' అంటూ మనమీద నిష్ఠూరం వేస్తారు'' చిరునవ్వుతో హాస్యమాడాడు కమలాకర్.

''మీ ముద్దుల చెల్లెలికి ఏదైనా లోటు జరిగితే తమరు మాత్రం ఊరుకుంటారా!'' కవిత కూడా నవ్వుతూనే జవాబిచ్చింది.

బలవంతంగా నవ్వింది సింధు. రెండు మెతుకులు కలికానపించి కంచం దగ్గరనుండి లేచింది.

తనకిచ్చిన రూమ్లోకి వెళ్లింది పడుకునేం

## అన్నీ మామూలే!

'రాంగోపాల్వర్మ కార్పొరేషన్లో నాకు సినిమా ఛాన్స్ వస్తే గోరంతలు కొండంతలుగా రాస్తున్నారు. సినిమా ఛాన్స్ రాకపోతే ఏం మాట్లాడడంలేదు' అంటూ పత్రికలపై రుసరుసలాడుతోంది అంతరామాలి. 'వర్మతో నీకు సన్నిహిత సంబంధాలున్నాయటకదా ఏంటి సంగతి?' అని అడిగితే ఇలా ప్రతిస్పందించింది. 'ఇండస్ట్రీలో ఇవన్నీ మామూలే. వర్మ కంపెనీ నిర్మించి సినిమాలో ఛాన్స్ వస్తే సంతోషిస్తాను. రాకుంటే ఎందుకు రాలేదని అడిగే ధైర్యం నాకుండదు. ఎందుకంటే ఒకరికి ఛాన్స్ ఇవ్వడం, మరొకరికి లేదని చెప్పడం ఆయన వ్యక్తిగతం. అన్నిట్లో జోక్యం చేసుకోవడానికి నేనెవర్ని?' అంటూ ఎదురుప్రశ్న వేస్తోంది.

దుకు. కానీ..దయలేని నిదుర దరిచేరనంది మొండిగా.

ఎందుకోగాని సింధుకు తమ తొలిరేయి జ్ఞాపకం వచ్చింది. ఎంత మృదువుగా, సున్నితంగా ప్రవర్తించాడు సాగర్.

★ ★ ★

ఇంట్లోనే ఫస్ట్‌నైట్ ఏర్పాటు చెయ్యాలని అనుకున్న పెద్దలను వారించాడు సాగర్. ఇరుకుగదిలో..ఇబ్బందిగా..ఆ కార్యక్రమం జరగడం తన కిష్టం లేదని కరాఖండిగా చెప్పేశాడు.

హనీమూన్ ట్రిప్ ఏర్పాటు చేశాడు. ఏకాంతం దొరగ్గానే ఆమె పొందుకోసం ఆరాట పడిపోలేదతడు. ముందర మనసువిప్పి చెప్పుకోవాలన్నాడు.

అతడి కాలేజీ రోజుల ముచ్చట్లన్నీ చెప్పాడు. సింధు అభిరుచుల గురించి, ఆమె ఫ్రెండ్స్ గురించి..హాబీల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నాడు. బెస్ట్‌ఫ్రెండ్స్‌లా గడిపారు ఇద్దరూ ఆ రాత్రి.

సింధుకి అతడి ప్రవర్తన వింత గొలిపింది. గదిలోకి రాగానే అమాంతం తనని వాటేసుకుంటాడనీ, ఆబగా ఆత్రంగా ఆక్రమించుకుంటాడనీ అనుకుంది ఆమె. కానీ..అతడి ప్రవర్తన ఆమె ఊహలకి విరుద్ధంగా ఉండడంతో అబ్బురపడింది.

రెండో రాత్రి అంతే.. సింధుతో చిన్న చిన్న సరసపూరిత సంభాషణలు చేయడం..చిరు

చిరు స్పర్శలు..అంతకుమించి మరేం లేదు. సింధుకి కూడా అతనంటే బెరుకుపోయి సాన్నిహిత్యం ఏర్పడింది.

మూడోరాత్రి..కొసరుముద్దులు..కౌగిలింతలు..

ఇలా హనీమూన్‌లో గడిపిన వారం రోజులు చిలిపి ముద్దులు..చిరుస్పర్శలు..అంతకు మినహా ముందుకుపోలేదతడు. చూడవలసిన ప్రదేశాలన్నీ చూసేసారు. ఆ మరునాడే వారి ప్రయాణం. ఎవరైనా హనీమూన్ ఎలా జరిగిందంటే ఏం చెప్పాలి? ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు ఇతడు?

తిరిగి-తిరిగి రూమ్‌కొచ్చాక వేడి నీటితో షవర్‌బాత్ చేసి లేత ఊదారంగు నైటీ వేసుకుని తడి తలను ఫ్యాన్‌క్రింద ఆరబెట్టుకుంటోంది సింధు.

తడి-పొడి శిరోజాలు..కడలి కెరటాల్లా పరుచుకున్నాయి వీపు మీద. ఏ అలంకరణ లేని పచ్చని ఆమె దేహకాంతి ముందు ట్యూబ్‌లైట్ వెలుగు వెలవెలబోతోంది. స్నానం ముగించుకొని వచ్చిన సాగర్ సింధునలా చూసి విచలితుడయ్యాడు.

మంచున తడిసిన మల్లికలా..మరులొలికించే శృంగారసామ్రాజ్ఞిలా.. అందాలు చిందే చందమామలా..స్నిగ్ధసుకుమార సౌందర్యాల్ని వెదజల్లే శిరీష కుసుమకోమలి సింధు...అతడి మనసుని గాలం వేసి లాగేసింది.

అతని చేతులామె తనూలతికను చుట్టుకున్నాయి. కాంతుని నులివెచ్చని బాహుస్పర్శతో సింధు శరీరం ఉత్తుంగతరంగంలా ఎగిసిపడింది.

''సింధూ..మై లవ్..వారం రోజుల ఈ విరహం ఎందుకో తెలుసా! జీవితంలో మన మధ్య దూరమన్నదే పెరగకుండా ఉండడానికి. ఒకరినొకరు బాగా అర్థం చేసుకొని ఒకరి ఇష్టాయిష్టాలు ఇంకొకరు తెలుసుకున్న తరువాతే మన తొలి సంగమం జరగాలని ఆకాంక్షించాను. నువ్వు కూడా అందుకు సహకరించావు. థాంక్యూ డియర్'' అంటూ ఆమెను ఆర్తిగా కౌగలించుకున్నాడు.

★ ★ ★

కమలాకర్ ఆఫీస్‌కెళ్లే సన్నాహాల్లో ఉన్నాడు.

''కవితా..ఓ కవితా'' గట్టిగా అరిచాడు.

''వస్తున్నానండీ''

''ఎన్నిసార్లు చెప్పాలి నీకు? నా బట్టలు లాండ్రీకి వేయవద్దని. ఇంట్లోనే ఉతకమని ఎప్పటికప్పుడు చెప్తూనే ఉన్నాను. అయినా..నీకీమధ్య బద్ధకం బాగా ఎక్కువైంది. నే వెళ్లాక ఏం చేస్తున్నావు? ఖాళీగా ఉండి పెద్దగుర్రానికి పళ్లు తోముతున్నావా!'' కోపం తీవ్రస్థాయిలో ప్రస్ఫుటించింది కమలాకర్ పలుకులలో.

''సారీ మహానుభావా కాస్త ఆగండి. ఏమైంది? బటనేగా ఊడింది. క్షణంలో కుట్టేస్తాను'' మెత్తగానే బదులిస్తూ బటన్ కుట్టడం మొదలెట్టింది కవిత.

ఇదంతా చూసి ఆశ్చర్యపోయింది సింధు. ఎంతో సహనశీలిలా అందరితోనూ ప్రవర్తించే కమలాకర్, భార్య మీద ఎలా పెత్తనం చేస్తున్నాడో చూసిన ఆమెకు ఎంతో విచిత్రంగా అనిపించింది.

ప్రతి మగవాడూ ఇంతేనా! భార్య మీద జులుం చేయడమేనా! వారి జీవిత ధ్యేయం..ఇదేనా పురుషాహంకారమంటే?

సింధూని విభ్రాంతపరచిన విషయం ఇంకొకటి ఉంది. అంతగా కసురుకున్నా కవిత నోరిప్పి వాదిం

## అవంటే అయిష్టం

**'మంచి పాత్రలొస్తే నా సత్తా నిరూపించుకుంటాను' అంటోంది గజాలా. స్టూడెంట్ నెంబర్ 1 చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన గజాలా యువతరం హీరోలతో నటించి మెప్పించింది. ఇప్పుడామె 'మల్లీశ్వరి' చిత్రంలో అతిథి పాత్రలో నటిస్తోంది. దీంతోపాటు ఇవివి తనయుడు నరేష్‌కి 'రాంబాబుగాడి పెళ్లాం'గా, డైరెక్టర్ సెల్వ దర్శకత్వంలో రూపొందుతున్న ఓ తమిళ చిత్రంలో నటించే ఛాన్స్ కొట్టేసింది. సంప్రదాయమైన పాత్రలు చేయడంతో పాటు గ్లామర్ పాత్రలు చేయడం అంటే చాలా ఇష్టంట. సినిమా కథ విని సంతృప్తి పడితేనే కాల్షీట్లు ఇస్తానని చెబుతున్న గజాలా బాలీవుడ్ కంటే టాలీవుడ్ అంటే ఇష్టమంటోంది.**




చకపోవడమే ఆశ్చర్యం కలిగించింది. అంత సహనం ఎలా సాధ్యం? ఆ ప్రశ్నే ఆమెను పదే పదే వేధించింది.

ఆ రాత్రి భోజనాలైనాక కాసేపు కబుర్లాడుకొని గుడ్‌నైట్ చెప్పుకున్నాక ఎవరి గదుల్లోకి వారు వెళ్లిపోయారు. ఎంత ప్రయత్నించినా నిద్ర రాని సింధు అసహనంగా పడకమీద దొర్లింది. ఎందుకోగాని తలంతా భారంగా తయారై బాగా నొప్పి పెడుతోంది. ఝండూబామ్ ఉందేమోనని వెదికింది. ఎక్కడా కనబడలేదు. పోనీ.. కవితనడిగితే.. పాపం! పగలంతా పని చేసి ఉంటుంది. పడుకుందేమో.. డిస్టర్బ్ చేయడం అంత బాగోదు అనుకుంది సింధు.

అయినాసరే.. రాకాసి తల నొప్పి వీడనంటోంది. కమలాకర్ గది తలుపు తట్టి, ఏదైనా పెయిన్‌బామ్ ఉందేమో అడుగుదామని అతడి గది ముందు ఆగిన సింధు ఆగిపోయింది సడెన్‌గా.

## కొత్త మలుపు

**చాలాకాలంపాటు ప్రేమాయణం సాగించి గత ఏడాది ఒకటైన రోజా-సెల్వమణిల జీవితం కొత్త మలుపులు తిరుగుతోంది. వారి అనురాగానికి చిహ్నంగా చిన్నిరోజా వారి జీవితంలోకి ప్రవేశించింది. అచ్చం రోజాలాగా బొద్దుగా, ముద్దుగా ఉన్న కూతురిని చూసుకుని వారిద్దరూ తెగ ఆనందపడిపోతున్నారు. భార్యకి సిజేరియన్ ఆపరేషన్ అయిందగ్గరినించి సెల్వమణి ఆమెని వదిలి ఎక్కడికీ వెళ్లడం లేదట. సీరియల్స్‌లో నటిస్తూ బిజీగా ఉన్న రోజా కొన్నాళ్ళు బెడ్‌రెస్ట్ తీసుకోవాల్సి రావడంతో చిన్నారిరోజాతో ఎక్కువసేపు గడిపే అవకాశం బాగా చిక్కినట్టుంది. ఇలాంటి ఖాళీ సమయాలే పిల్లలకీ, పెద్దలకీ మధ్య అనుబంధాన్ని పెంచుకోవడానికి దోహదపడతాయంటున్నారు.**



''తియ్యండి ముందర.. మర్యాదగా చెయ్యి తీస్తారా లేదా!'' విసురుగా అంటోంది కవిత.

''కవీ.. కవీ.. డార్లింగ్.. ప్లీజ్.. కరుణించవా'' భార్యని బతిమలాడుతున్నాడు కమలాకర్.

''ప్రొద్దున్నేమన్నారూ.. నాకు బద్ధకమెక్కువైందా? మీరు వెళ్లాక ఖాళీగా ఉండి పెద్దగుర్రానికి పళ్లు తోముతున్నానా! అందుకే చెప్తున్నాను ఈ పనికి కూడా నాకు బద్ధకంగానే ఉంది..''

''సారీ హనీ.. వెరీ సారీ.. ఆఫీస్‌కి వెళ్లే టెన్షన్‌లో అలా కసురుకున్నాను. ఏమీ అనుకోకు. ప్లీజ్ ఈ భక్తుని కనికరించు దేవీ..''

''నథింగ్ డూయింగ్. మీ పప్పులేం నా దగ్గర ఉడకవు. ఉదయం పూట కసురుకుని, ఈ వేళప్పుడు కాళ్లబేరానికి రావడం మీకలవాటే కదా. ఇలా ఎన్నిసార్లు జరగలేదూ..''

''నిజంగా నేను చేసింది పొరబాటే. కావాలంటే ఏ శిక్ష విధిస్తావో విధించు'' రాజీధోరణిలో అంటున్నాడు కమలాకర్.

అధికారం నిండిన స్వరంతో ''అయితే ఓ వంద గుంజీలు తియ్యండి'' అంటోంది కవిత.

''తప్పుదా.. ఏం చేస్తాం.. వసుదేవుడంతటివాడికే..'' ''అంటే.. నేను గాడిదనా'' హుంకరించింది కవిత. ''అమ్మమ్మ.. అంత మాటంటానా.. ఏదో నోరు జారింది. నీ ఆజ్ఞప్రకారం గుంజీలు తీయడానికి నేను రెడీ''

''స్టార్ట్ రెడీ.. వన్.. టూ.. త్రీ..'' నవ్వుల మధ్యన లెక్కిస్తోంది కవిత.

''కవీ.. కవీ.. కాళ్లు నొప్పులు పుడుతున్నాయి.. ఈ దీనునిపై జాలి దలుచలేవా!''

''ఓకే.. ఇంకెప్పుడు నన్నేమీ అనరుగా.. మనిద్దరమే ఉన్నప్పుడు బాధలేదుగానీ సింధు కూడా ఇంట్లో ఉందిగా.. అందుకే కాస్త ఫీలయ్యాను. ఆ.. అన్నట్లు రేపు మీరింటికి వచ్చేటప్పుడు సింధుకి మంచి చీర కొనుక్కురండి.''

''అటులనే సఖీ.. దాసుడు నీ ఆజ్ఞను ఎన్నడు ధిక్కరించేడు కనుక. అయితే నాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసినట్లేగా..'' కోరిక నిండిన స్వరంతో అన్నాడు కమలాకర్.

సెలయేరు పారినట్లుగా గలగల నవ్వింది కవిత.

కవిత నవ్వులు..గాజుల చిరు రవళులు..మువ్వల పట్టీల మోతలు..గుసగుసమంటూ చెప్పుకుంటున్న తీపికబుర్లు.

వింటున్న సింధు తన చెవులను తానే నమ్మలేకపోయింది.

పగలంతా అన్నయ్యకి చరణదాసిలా ప్రవర్తించే వదిన, రాత్రయ్యేసరికి పడకమీద ఎంతగా దబాయిస్తోంది? బాస్‌లా అధికారం చెలాయిస్తోంది.

అన్నయ్య మాత్రం! పగలంతా గడగడలాడించి.. రాత్రివేళ పిల్లిలా మారిపోతూ 'జోరూకా గులాం' అనిపించుకుంటున్నాడు.

ఎంతటి విచిత్రం?

ఈ క్షణిక సుఖం కోసం భార్యాభర్తలిద్దరూ ఒకరినొకరు మోసగించుకుంటూ.. మభ్యపెట్టుకుంటూ జీవిస్తారెందుకు?

ఆలుమగల సంబంధం అంటేనే ఇదా?

సడి చేయకుండా పోయి పడుకుంది సింధు.

★ ★ ★

''సింధూ.. నేనొక్క సంగతి అడుగుతాను దాచకుండా నిజం చెప్తావా?'' కిచెన్‌లో కాఫీ కలుపుతూ అడిగింది కవిత.

నీట్‌గా తయారైన ఆమె, ఫ్రెష్‌గా నీహార బిందువులావరించిన నందివర్ధనంలా ఉంది.

''ఏమిటొదినా.. అడుగు.. నీ దగ్గర నాకు దాపరికమేంటి?''

''నువ్వు, సాగర్ పోట్లాడుకున్నారు కదూ!'' సూటిగా కవిత అడిగిన ప్రశ్న సింధు గుండెను ములుకులా తాకింది.

ఆమె మౌనాన్ని అర్థం చేసుకుంది కవిత.

కాసేపాగి ''నువ్వెలా పోల్చావు వదినా?'' అంది సింధు మెల్లగా.

''నువ్వొచ్చినప్పుడే.. ఏడ్చి ఏడ్చి ఉబ్బిపోయిన నీ కళ్లు, ఎర్రగా కందిపోయిన నీ ముఖం.. కంగారును కప్పిపుచ్చుకుంటూ నువ్వు చూసిన చూపులు.. ఇవన్నీ చెప్పకనే చెప్పాయి''

అంతే.. భోరుమంది సింధు. తనకి సాగర్‌కి మధ్య తలెత్తిన కలహం గురించి, దాని ఫలితం గురించి చెప్పుకుంది. కవితతో తన మనసు విప్పి చెప్పాక తేలికగా అనిపించింది సింధుకి.

అంతా విన్నాక ''తప్పు నీది కూడా ఉంది సింధూ'' అంది కవిత సాలోచనగా.

''నాదా!'' అయోమయంగా అడిగింది సింధు.

''అవును సింధూ.. మగవాడన్నాక ఇంటా బయట ఎన్నో రకాల ఒత్తిడులకి గురవుతూ ఉంటాడు. దాని వలన అప్పుడప్పుడు మన మీద కోపగించుకోవచ్చు కూడా. అలాంటప్పుడు మనం కాస్త మౌనం వహిస్తే సమస్య తీవ్రతరమవ్వదు'' అంది కవిత.

''ఆహా! అలా అయితే.. తమరు మాత్రం

నిన్న రాత్రి మా అన్నయ్య మీద మాటలతో దాడి ఎందుకు చేసినట్లో'' చటుక్కున అనేసి, దొరికిపోయినట్లుగా నాలిక్కరుచుకుంది సింధు.

అనుమానంగా చూసింది కవిత. తప్పు చేసినట్లుగా తలదించుకుంది సింధు.

గడ్డం పట్టుకొని ఆమె కళ్లల్లోకి చూసింది కవిత. ఆ చూపుల్లో సింధు పట్ల కోపం లేదు. ఆమె అమాయకత్వాన్ని చూసి జాలిపడుతున్నట్లుగా ఉంది. ''ఓ.. అంతా విన్నావన్న మాట.. అయితే నా పని మరింత సులువైంది'' అంది చిరుమందహాసం చిందిస్తూ. తెల్లబోయింది సింధు. ఇదేంటి? వదినిలా అంటోంది.

''భార్యాభర్తల పోట్లాటలు పగటి వేళకే సొంతమవ్వాలి కాని, పడకటింటికి కాదు. ఎన్ని రకాల అభిప్రాయభేదాలున్నా అవన్నీ పక్కమీదికి చేరే ముందే పరిష్కరించుకోవాలి. లేకపోతే దాంపత్యం నరకమవుతుంది'' అంది కవిత నాందీ ప్రస్తావన చేస్తూ.

''కానీ.. ఇలా రాజీ పడడం ఆత్మవంచన చేసుకోవడం కాదా'' సింధు ప్రశ్నించింది.

''ఎంతమాత్రం కాదు. తెల్లారిలేస్తే మనం ఎన్ని విషయాల్లోనో.. ఎందరితోనో రాజీపడుతూంటాం. ఇరుగు పొరుగువారితో పనివాళ్లతో.. ఇలా ఎన్నో రకాలుగా. అలాంటిది జీవితాంతం మనకు తోడు నీడగా నిలిచి మనని రక్షించే భర్తతో మాత్రం గొడవెందుకు పడాలి? రాజీ పడితే తప్పేముంది?'' కవిత మాటలు పదునుగా ఉన్నాయి.

సింధు ఆసక్తిగా ముందుకి వంగి ''నువ్వు చెప్పినదీ నిజమే అనుకుందాం. కానీ వాళ్ల సూటిపోటీ మాటలకు గాయపడ్డ మనసు మాటేమిటి? మన మనసు దెబ్బతిన్నదని వారికెలా తెలుస్తుంది?'' అడిగింది.

కవిత చిన్నగా నవ్వి ''బహుశా మొగుడి మీద అలగడమనే సంప్రదాయం ఇందుకే మొదలైందేమో.. అలకనేది మన మనసులోని బాధను కడుక్కునేందుకు ఏర్పాటు చేసుకున్న ఒక పన్నీటి జల్లు కావాలి. మనం అలిగినప్పుడు వారు బ్రతిమలాడుతుండగానే వారి ప్రవర్తన వలన మన మనసెలా గాయపడిందో తెలియజేయాలి'' అంది.

''ఆ టైమ్‌లో అలిగి మన మనసులో మాట బయటపెట్టాక తన పబ్బం గడుపుకునేందుకు లొంగినట్లుగా కనిపిస్తాడు మగవాడు. అదో అందమైన భ్రమ'' నిర్లక్ష్యంగా అంది సింధు.

''వారు మనపై దెబ్బలాడినప్పుడు మనం ఎదురాడక, మిన్నక ఉండిపోతే వారి ఇగో శాటిస్‌పై అవుతుంది. అదే రాత్రి పూట వారు మన అడుగులకి మడుగులొత్తితే మన అలక సంతృప్తిపడుతుంది. రెండు విధాలు నాణానికున్న బొమ్మ-బొరుసుల్లాంటివి'' చెప్పింది కవిత. ఆమె తాపత్రయమంతా ఆవేశంతో ఉడికిపోతున్న సింధుని శాంతింపచేయాలనే.

''నిజమేననుకో.. కాని.. రెండు చోట్ల బెనిఫిట్ వాళ్లకే కదా! ఎలా చూసినా వాళ్లదే పై చేయిగా ఉంటుంది'' శంకలు విడిచిపెట్టని సింధు అడిగింది.

తదేకంగా సింధు ముఖంలోకే చూస్తూ ''నేనో ప్రశ్న అడుగుతాను. సిన్సియర్‌గా జవాబు చెప్పు. సెక్స్ తాలూకు అనుభూతి, అవసరం మగాడికేనా.. ఆడదానికి మాత్రం లేదా. ఆ టైమ్‌లో వాళ్లు కూడా ఆనందించరా'' సూటిగా ప్రశ్నించింది కవిత. వెంటనే బదులీయలేకపోయింది సింధు.

''కాకపోతే పురుషుడు తన కోరికను బయటకు వ్యక్తపరుస్తాడు. స్త్రీ సిగ్గువలన బయల్పరచదు. అంతే..'' చెప్పింది కవిత మళ్లీ.


కవిత మాటల్లోని నిజం.. సింధు హృదయపు పొరలను చీల్చుకొని దూసుకువెళ్లింది.

'నిజమే, సెక్స్‌లో ఉండే హాయిని, రమ్యానుభూతిని స్త్రీ కూడా ఆస్వాదిస్తుంది. స్త్రీపురుషులిద్దరూ కలిస్తేనే సృష్టి. ఏ ఒక్కరు లోపించినా సృష్టి కార్యం సాగదు. అటువంటప్పుడు ఈ ఎక్కువ, తక్కువల ప్రసక్తి దేనికి?' సింధు మెదడులో ఆలోచనలు ఒకదానికొకటి ఒరుసుకుని పదును తేల్తున్నాయి.

ఆవేశంలో సాగర్ ఏదో అన్నాడని తొందరపడి తను కూడా మాట జారింది. కాస్త సంయమనం పాటిస్తే సమస్య దూదిపింజలా తేలిపోయేది. ఇప్పుడు విచారించి ఏం ప్రయోజనం? చేసిన తప్పు సరిదిద్దుకొని, వెళ్లి సాగర్ సందిట్లో వాలిపోతే...

ఈ ఆలోచనకి సింధు హృదయం తేలికపడింది. ''వదినా.. నేనింక వెళ్తాను'' హఠాత్తుగా లేచి నిలబడిన సింధుని చూసి నవ్వింది కవిత.

''లేడికి లేచిందే పరుగా.. సాయంత్రం దాకా ఆగవమ్మా మరదలా. మీ అన్నయ్య నీకు చీర తెస్తానన్నారు'' ఆప్యాయంగా సింధు చేయి పట్టుకు లాగింది కవిత.




అయితే సింధు మదిలో సాగర్‌ని చూడాలన్న ఆరాటం ఆమెను క్షణం సేపు నిలువనీయలేదు. ''చాలా థాంక్స్ వదినా.. నీ మూలంగా మా మధ్య తలెత్తిన మనస్పర్థలను తుడిచేసుకునే అవకాశం కలిగింది. మళ్లీ ఈసారి వస్తా.. ఒంటరిగా కాదు జంటగా'' పకపక నవ్వేసి బ్యాగ్ తీసుకు బయల్దేరింది సింధు. ఆమె ఇల్లు చేరేసరికి సాగర్ ఇంట్లోనే ఉన్నాడు. రెండ్రోజులకే అతడి ముఖం పీక్కుపోయింది వెయ్యి లంఖణాలు చేసిన వాడిలా. కళ్లు లోతుకుపోయాయి. గడ్డం మాసిపోయింది. అతడినలా చూసిన సింధుకి కన్నీళ్లాగలేదు.

సింధుని చూడగానే అతడి వదనంలోకి వెలుగు దూసుకొచ్చింది తారాజువ్వలా. ఒక్క ఉదుటున ఆమెను చేరి ఆత్రంగా కౌగలించుకున్నాడు.

''సింధూ.. సారీరా.. వెళ్తూ వెళ్తూ నా గుండెను కోసి.. నీ కూడా పట్టుకుపోయావు. నేను చేసిన చిన్ని నేరానికి ఇంత పెద్ద శిక్ష. వద్దురా.. అయాం సారీ.. వెరీ సారీ.. నేనే నీ దగ్గరకు వద్దామని అనుకుంటున్నాను. కానీ నా మీద దయతో నువ్వే వచ్చేశావు'' నిద్రలో కలవరించుతున్నట్లుగా ఆమె చెవిలో చెప్పాడు సాగర్.

సింధు కూడా ఆగలేక అతడిని కరుచుకుపోయి వెక్కి వెక్కి ఏడ్చింది. ఆత్రంగా అందిన చోటల్లా ముద్దుల వర్షం కురిపిస్తున్నాడు సాగర్.

''నన్ను క్షమించండి. ఇంకెప్పుడూ మీ మనసు నొప్పించను'' అంది సింధు ఆర్తిగా.

''అయితే ఒక్క షరతు. పగలంతా నువ్వు నా మాట విను. రాత్రి మాత్రం నేన్నీమాటే వింటాను. నువ్వెలా చెబితే అలాగే'' కొంటెగా అన్నాడు సాగర్. ''యూ.. నాటీ..'' అతన్ని దూరంగా ఒక్క తోపుతోసి, గుండెలమీద గుప్పిళ్లతో కొట్టింది సింధు.

''ఏయ్.. నేనేం అన్నానిప్పుడూ.. రాత్రి నీ మాటే వింటానన్నాను. అంతేగా.. అదీ తప్పే..'' సింధు భుజాలు పట్టి మరింతగా అదుముకుంటూ అన్నాడు సాగర్.

''అవును. అప్పుడు మీరు నా మాట వినక తప్పదు. ఎందుకంటే నేనప్పుడు మీపైన ఆజ్ఞలు జారీ చేసే అధికారిని'' దర్పంగా అంటూ, మువ్వలు గలగల మ్రోగినట్లుగా నవ్వింది సింధు.

''పద.. పద.. నీతో చాలా పనుంది'' ఆమెను రెండు చేతుల మీదుగా ఎత్తుకొని బెడ్‌రూమ్‌లోకి నడిచాడతడు.

''ఆ వేళలో నీకు ఇల్లాలినీ.. ఈ ఝాము నీపైన అధికారినీ..'' ఎక్కడ నుండో పాట వినిపిస్తోంది శ్రావ్యంగా.

☆